# ఏపీపీఎస్సీ గ్రూప్‌-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** | **మొత్తం ప్రశ్నలు: 150** | **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ఇటీవల జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి) సందర్భంగా ప్రారంభ ఉపన్యాసాన్ని రేస్‌కోర్స్ రోడ్ నుంచి ఎక్కడికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన సందేశాన్ని ఇచ్చారు?

1) మధ్యప్రదేశ్‌లోని భభ్రా 2) ఛత్తీస్‌గఢ్‌లోని నయారామ్‌పూర్

3) ఆంధ్రప్రదేశ్‌లోని మోరీ 4) ఏదీకాదు

**2.** ఆకర్షణీయ నగరాల ఛాలెంజ్ పోటీలో తొలి జాబితాలో 20 నగరాలను 2016, జనవరి 28న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే కిందివాటిలో ఏ నగరం ఈ జాబితాలో లేదు?

1) విశాఖపట్నం 2) కాకినాడ 3) తిరుపతి 4) చెన్నై

**3.** ఇటీవల ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ 'ద టర్బులెంట్ ఇయర్స్' అనే పుస్తకాన్ని న్యూదిల్లీలో ఆవిష్కరించారు. ఈ పుస్తక రచయిత ఎవరు?

1) వై.వి. రెడ్డి 2) ఉర్జిత్ పటేల్ 3) రఘురామ్ రాజన్ 4) ప్రణబ్ ముఖర్జీ

**4.** 2016, జనవరి 28న లాలా లజపతిరాయ్ 150వ జయంతి వేడుకలు జరిగాయి. గాంధీజీ ఇతడిని ఏమని పిలిచేవారు?

1) పంజాబ్ కేసరి 2) పంజాబ్ శక్తి 3) సూర్య శక్తి 4) పంజాబ్ సింహ

**5.** గూగుల్ ఇండియా, భారతీయ రైల్వేకు చెందిన రైల్ టెల్ సంస్థలు సంయుక్తంగా ఉచిత వైఫై సౌకర్యాన్ని భారతదేశంలో కల్పించాయి. 2016, జనవరి 23న కేంద్ర రైల్వేశాఖా మంత్రి సురేశ్ ప్రభు దీన్ని ప్రారంభించారు. అయితే మనదేశంలో మొదటి వేగవంతమైన వైఫై సౌకర్యం ఉన్న రైల్వే స్టేషన్ ఏది?

1) ముంబయి చర్చి గేట్ 2) ముంబయి సెంట్రల్

3) చెన్నై సెంట్రల్ 4) అహ్మదాబాద్

**6.** 88వ ఆస్కార్ అవార్డులను 2016, ఫిబ్రవరి 29న ప్రదానం చేశారు. దీనికి సంబంధించి కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1) ఉత్తమ చిత్రం | ఎ) లియోనార్డో డికాప్రియో |
| 2) ఉత్తమ నటుడు | బి) దరివెనెంట్ |
| 3) ఉత్తమ నటి | సి) స్పాట్‌లైట్ |
| 4) ఉత్తమ దర్శకుడు | డి) బ్రి లార్సన్ |
| | ఇ) రూమ్ |
| | ఎఫ్) అలెజాండ్రో గోజాలెజ్ ఇనార్రిటు |

1) 1-ఇ, 2-ఎఫ్, 3-ఎ, 4-డి 2) 1-బి, 2-ఎ, 3-డి, 4-ఎఫ్

3) 1-సి, 2-ఎ, 3-డి, 4-ఎఫ్ 4) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**7.** ఇటీవల 2016, ఫిబ్రవరిలో వార్తల్లోకెక్కిన ఛాబహార్ రేవు గురించి కిందివాటిలో సరికానిది?

1) ఇది ఇరాక్‌లోని ఓడరేవు.

2) దీని అభివృద్ధికి 150 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని భారత్ అందిస్తుంది.

3) 2016, ఫిబ్రవరి 24న కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

4) ఈ ఆర్థిక సహాయాన్ని EXIM బ్యాంకు అందిస్తుంది.

**8.** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే' 2016ను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖామంత్రి ఎం.వెంకయ్య నాయుడు దిల్లీలో 2016, ఫిబ్రవరి 15న విడుదల చేశారు. అయితే దీని గురించి కిందివాటిలో సరైంది-

1) అత్యంత తక్కువ పరిశుభ్ర నగరం బిహార్‌లో ఉంది.

2) అత్యంత పరిశుభ్రమైన నగరం చండీగఢ్.

3) ఈ సర్వేను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్వహించింది.

4) దేశవ్యాప్తంగా 73 నగరాల్లో పరిశుభ్రతపై సర్వే నిర్వహించింది.

**9.** 2016, ఫిబ్రవరిలో జరిగిన కింది నియామకాలను జతపరచండి.

| | |
|---|---|
| 1) సీఆర్‌పీఎఫ్ | ఎ) కిషన్‌కుమార్ శర్మ |
| 2) బీఎస్ఎఫ్ | బి) ఎ.ఆర్. సుందర్ |
| 3) సశస్త్రసీమాబల్ (ఎస్ఎస్‌బీ) | సి) హెచ్.సి.ఎస్. బిస్త్ |
| 4) తూర్పు నౌకాదళాధిపతి | డి) దుర్గాప్రసాద్ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి   2) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

3) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి   4) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి

**10.** భారత్‌లో మహిళల కోసం అభివృద్ధి చేసిన దీర్ఘశ్రేణి తుపాకి ఏది?

1) లిడార్   2) నిడార్   3) రాడార్   4) ప్లీయర్

**11.** 2016, మార్చి 4న 50,000 కోట్ల రూపాయలతో సేతు భారత ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలో ప్రారంభించారు. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం

2) జాతీయ రహదారులను నౌకాశ్రయాలతో అనుసంధానించడం

3) జాతీయ రహదారుల్లో రైల్వే లెవల్ క్రాసింగ్స్ లేకుండా చూడటం

4) సముద్ర తీర ప్రాంతాల్లో రైల్వే బ్రిడ్జ్‌ల నిర్మాణం

**12.** 2016, మార్చి 28న కేంద్ర ప్రభుత్వం ఉత్తరాఖండ్‌లో రాష్ట్రపతి పాలన విధించింది. అయితే కిందివాటిలో భిన్నమైంది?

1) ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో మూడుసార్లు రాష్ట్రపతి పాలన విధించారు.

2) ఇంతవరకు రాష్ట్రపతి పాలన విధించని రాష్ట్రాలు గోవా, తెలంగాణ.

3) రాష్ట్రపతి పాలనను ఎక్కువసార్లు విధించిన రాష్ట్రాలు ఉత్తర్‌ప్రదేశ్, కేరళ.

4) రాష్ట్రపతి పాలనా కాలంలో రాష్ట్ర బడ్జెట్‌ను పార్లమెంటు ఆమోదిస్తుంది.

**13.** 2016, మార్చి 22న బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఉగ్రవాదులు బాంబు పేలుళ్లు జరిపారు. ఈ పేలుళ్లలో 35 మంది మృతి చెందారు. బ్రస్సెల్స్‌లోని విమానాశ్రయ సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఈ విమానాశ్రయం పేరేంటి?

1) సువర్ణభూమి   2) హీతు   3) జావెన్‌టెమ్   4) శాన్‌మారియో

**14.** 2016, మార్చిలో BARC అనే సంస్థ కొత్త రకం కంది వంగడాన్ని తయారు చేసింది. దాని పేరు TT – 401. TT అంటే ట్రాంబేతూర్. ఇది హెక్టారుకు 2550 కిలోల దిగుబడిని ఇస్తుంది. అయితే దీన్ని ప్రస్తుతం ఏ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు?

1) తమిళనాడు   2) ఆంధ్రప్రదేశ్   3) మధ్యప్రదేశ్   4) మహారాష్ట్ర

**15.** భూకంప హెచ్చరిక పద్ధతిలో భారతదేశంలో నిర్మించిన మొదటి సెక్రటేరియట్ ఏ రాష్ట్రంలో ఉంది?

1) హరియాణ   2) పంజాబ్   3) చత్తీస్‌గఢ్   4) ఝార్ఖండ్

**16.** 2016, ఏప్రిల్ 14న నరేంద్ర మోదీ E – NAM PORTAL ను న్యూదిల్లీలో ప్రారంభించారు. ఈ – ట్రేడింగ్ వేదిక గురించి కిందివాటిలో సరికానిది-

1) 6 రాష్ట్రాల్లోని 21 మండీలను ఎంపిక చేశారు.

2) బిహార్‌లో ఒక్క మండీ కూడా లేదు.

3) దీనిలో 25 రకాల వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించవచ్చు.

4) ఒక్కో మండీకి 30 లక్షల రూపాయల గ్రాంట్‌ను అందిస్తారు.

**17.** 2016, ఏప్రిల్‌లో జరిగిన ఖోంగ్‌జోమ్ దినోత్సవాలకు రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ హాజరయ్యారు. దీని గురించి కిందివాటిలో సరైంది-

1) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న ఈ ఉత్సవాలు జరుగుతాయి.

2) దీన్ని సిక్కింలో ప్రతి ఏడాది నిర్వహిస్తారు.

3) 1895లో బ్రిటిష్‌వారిపై భారత భూభాగంలో జరిగిన చివరి యుద్ధం ఖోంగ్‌జోమ్.

4) మణిపూర్ బ్రిటిష్ సామ్రాజ్యం కిందకు వచ్చిన భారత ఉపఖండంలోని చివరి ప్రాంతం.

**18.** 2016, ఏప్రిల్ 22న కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాలకు సంబంధించి మొత్తం ఆరుగురిని రాజ్యసభకు నామినేట్ చేసింది. అయితే కింది వారిలో ఎవరు ఈ ఆరుగురిలో లేరు?

1) మేరీకోమ్ 2) నవజ్యోత్‌సింగ్ సిద్దూ 3) సుజనా చౌదరి 4) సురేశ్ గోపీ

**19.** ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను గురించి నిర్వహించిన సర్వే నివేదిక 2016, ఏప్రిల్ 19న వెలువడింది. ఈ నివేదికను Reporters Without Borders అనే సంస్థ రూపొందించింది. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) ఈ సూచీలో నెదర్లాండ్స్‌ది మొదటి స్థానం.

2) 180 దేశాల జాబితాలో చైనాది 176వ స్థానం.

3) భారత దేశానిది 133వ స్థానం.

4) జర్నలిస్టుల బ్లాగర్ల భద్రత ఆధారంగా ఈ సూచీని రూపొందించారు.

**20.** ఇటీవల నీటిని శుభ్రపరచడానికి ఉపయోగించే బయోపాలిమర్‌ను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీ ఇన్ సైన్స్ టెక్నాలజీ సంస్థ శాస్త్రవేత్తలు అభివృద్ధి పరిచారు. ఈ సంస్థ ఏ నగరంలో ఉంది?

1) న్యూదిల్లీ 2) బెంగళూరు 3) భువనేశ్వర్ 4) గువాహటి

**21.** జాతీయ సాంకేతిక దినోత్సవం మే 11 సందర్భంగా సుఖోయ్ యుద్ధవిమానంలో గగన విహారం చేసిన యుద్ధ క్షిపణి?

1) లక్ష్య 2) శౌర్య 3) బ్రహ్మోస్ 4) పినాకిని

**22.** భారత్‌కు చెందిన సామాజిక శాస్త్ర అధ్యాపకుడు ప్రసాద్ కులకర్ణికి ఆసియా ప్రాంతానికిగాను కామన్వెల్త్ కథానిక అవార్డు – 2016కు ఎంపికయ్యారు. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో అసత్యమైంది ఏది?

1) ఈ అవార్డు 'కౌ అండ్ కంపెనీ' అనే కథకు లభించింది.

2) ఈ అవార్డు నగదు బహుమతి రూ. 2.5 లక్షలు

3) ఈయన మలేసియా ఎ.ఎల్.ఎన్. కళాశాలలో పని చేస్తున్నారు

4) ఏదీకాదు

**23.** మే 10 వరల్డ్ ల్యూపస్ డే. సాధారణంగా ల్యూపస్ వ్యాధి కింది ఎవరికి సంబంధించింది?

1) పురుషులు 2) స్త్రీలు 3) పిల్లలు 4) ఎవరూకాదు

**24.** 2016, మేలో కేంద్రప్రభుత్వం 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న పాలిథీన్ సంచుల వాడకాన్ని నిషేధించింది. మైక్రాన్ అంటే మీటర్‌లో ఎన్నోవంతు?

1) లక్ష 2) 10 లక్షలు 3) కోటి 4) 100 కోట్లు

**25.** 2016, మేలో 'రోను' తుపాను బంగ్లాదేశ్‌లో తీరాన్ని దాటింది. ఈ తుపాను ప్రభావంతో 20 మంది మరణించారు. ఇది ఎక్కడి తీరాన్ని తాకింది?

1) చిట్టగాంగ్ 2) ఢాకా 3) మిర్పూర్ 4) ఖాన్‌పూర్

**26.** ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రయోగశాలలో పెరిగే ఎముకను కనుక్కున్నారు. ఈ శాస్త్రవేత్తలు ఏ యూనివర్సిటీకి చెందినవారు?

1) కేంబ్రిడ్జి యూనివర్సిటీ 2) అన్నామలై యూనివర్సిటీ
3) కొలంబియా యూనివర్సిటి 4) జార్జియా యూనివర్సిటి

**27.** అణు సరఫరాదారుల బృందం (NSG)లో సభ్యత్వాన్ని భారత్‌కు నిరాకరిస్తున్నట్లు NSG 2016, జూన్ 24న ప్రకటించింది. NSGలో మొత్తం 48 సభ్యదేశాల్లో ఎన్ని దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయి?

1) 8 2) 18 3) 28 4) 38

**28.** 2016, జూన్ 29న మై స్టాంప్ పేరిట సొంత ఫొటో లేదా లోగోతో తపాలాబిళ్లను వినియోగించుకునే అవకాశం భారత తపాలా శాఖ వ్యక్తులు/ కార్పొరేట్ సంస్థలకు కల్పించింది. మై స్టాంప్ పేరిట అయితే సదరు వ్యక్తులు/ సంస్థలు తపాలా శాఖకు ఎంత చెల్లించాలి?

1) రూ. 12 లక్షలు 2) రూ. 13 లక్షలు 3) రూ. 14 లక్షలు 4) రూ. 15 లక్షలు

**29.** ఇస్రో PSLV – C – 34 రాకెట్ ద్వారా 2016, జూన్ 22న చేపట్టిన 20 ఉపగ్రహాల ప్రయోగం విజయవంతమైంది. అయితే దీని గురించి కిందివాటిలో ఏది సరైంది?

ఎ) 2008లో PSLV ద్వారా 10 ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించింది.

బి) ఇంతకు ముందు అత్యధిక ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపిన రికార్డు అమెరికా పేరిట ఉంది.

సి) కార్టోశాట్ – 2 ఉపగ్రహం రేడియో కమ్యూనిటీ సందేశ సేవలు అందిస్తుంది.

డి) M3M శాట్ అనేది గూగుల్ రుపొందించిన ఉపగ్రహం-

1) ఎ మాత్రమే 2) ఎ, బి 3) ఎ, డి 4) అన్నీ

**30.** 2016, జూన్ 24న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు తాష్కెంట్‌లో జరిగింది. దీని గురించి కిందివాటిలో సరికానిది ఏది?

1) దీన్ని 1996, ఏప్రిల్ 25న ఏర్పాటు చేశారు. 2) ఈ సంస్థ ప్రధాన కార్యాలయం బీజింగ్‌లో ఉంది.
3) కజకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, రష్యాలు దీనిలో సభ్యదేశాలు. 4) పైవన్నీ సరైనవే

**31.** ఇటీవల ఎలక్ట్రానిక్ సిగరెట్లను నిషేధించిన రాష్ట్రం-

1) కేరళ 2) మధ్యప్రదేశ్ 3) ఉత్తర్‌ప్రదేశ్ 4) తమిళనాడు

**32.** అమెరికా అంతరిక్ష సంస్థ నాసా 2016, జులై 5న 'జునో' అనే వ్యోమనౌకను గురు గ్రహం రహస్యాలను శోధించడానికి దాని కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. దీనికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) దీన్ని 2011, ఆగస్టు 5న కౌరు నుంచి ప్రయోగించారు.

బి) గురు గ్రహం కక్ష్యలోకి ప్రవేశించిన తొలి వ్యోమనౌక.

సి) ఇది అత్యల్ప పగటికాలం ఉండే గ్రహం (గురు గ్రహం).

డి) ఇది సౌరశక్తితో విధులు నిర్వహించిన తొలి వ్యోమనౌక.

1) బి, సి 2) సి, డి 3) ఎ, సి 4) ఎ, బి

**33.** సానియా మీర్జా ఆత్మకథ 'ఏస్ అగెనెస్ట్ ఆడ్స్' (Ace against odds) ను 2016, జులై 12న హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. హార్పర్ కొలిన్స్ అనే సంస్థ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. అయితే ఈ పుస్తక ఆవిష్కర్త?

1) అమితాబ్ బచ్చన్ 2) సల్మాన్ ఖాన్ 3) షారుఖ్ ఖాన్ 4) అమీర్ ఖాన్

**34.** 2016, జులై 10న జరిగిన యూరోకప్ ఫైనల్స్‌లో ఫ్రాన్స్‌పై పోర్చుగల్ 1 – 0 తేడాతో విజయం సాధించి తొలిసారిగా యూరోపియన్ ఛాంపియన్‌గా అవతరించింది. అయితే దీనికి ఆతిథ్యం ఇచ్చిన దేశం ఏది?

1) ఫ్రాన్స్ 2) అమెరికా 3) భారత్ 4) చైనా

**35.** 2016, జులై 26న విడుదల చేసిన ICC టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ నంబర్ వన్ ఆల్‌రౌండర్‌గా నిలిచాడు. గతంలో భారత్ నుంచి ఈ ఘనతను ఎంతమంది సాధించారు?

1) 0 2) ఒకరు 3) ఇద్దరు 4) ముగ్గురు

**36.** భారత కేంద్ర ప్రభుత్వం సరోగసి బిల్లు – 2016ను ఎప్పుడు ఆమోదించింది?

1) ఆగస్టు 25, 2016 2) ఆగస్టు 21, 2016 3) ఆగస్టు 30, 2016 4) ఆగస్టు 15, 2016

**37.** 2016లో World Risk Index లో భారతదేశం 77వ స్థానంలో నిలిచింది. అయితే మొత్తం ఎన్ని దేశాల్లో ఈ సర్వేను నిర్వహించారు?

1) 171 2) 177 3) 187 4) 191

**38.** నీరు, సబ్బుతో కడిగినప్పటికీ పాడవని మొబైల్ స్మార్ట్ ఫోన్‌ను ఇటీవల ఏ దేశ శాస్త్రవేత్తలు రూపొందించారు?

1) అమెరికా 2) చైనా 3) జపాన్ 4) స్విట్జర్లాండ్

**39.** ఏ నగరంలో 'నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబోరేటరీ' రూపొందించిన ప్రయోగ కేంద్రాన్ని రక్షణ మంత్రి మనోహర్ పారికర్ జాతికి అంకితం చేశారు?

1) కోల్‌కతా 2) చెన్నై 3) విశాఖపట్నం 4) ముంబయి

**40.** ఇటీవల 5 రోజుల పాటు ప్రపంచ ఆయుర్వేద ఉత్సవాన్ని ఎక్కడ నిర్వహించారు?

1) కాన్పూర్ (ఉత్తర్‌ప్రదేశ్) 2) భోపాల్ (మధ్యప్రదేశ్)
3) కోజికోడ్ (కేరళ) 4) వారణాసి (ఉత్తర్‌ప్రదేశ్)

**41.** ప్రపంచంలో అతిపెద్ద రేడియో టెలిస్కోపును ఏ దేశం నిర్మించింది?

1) చైనా 2) భారత్ 3) ఫ్రాన్స్ 4) అమెరికా

**42.** 2016, సెప్టెంబరు 24న బెల్జియం ఓపెన్ డబుల్ టెన్నిస్‌ను గెలుచుకున్నది ఎవరు?

1) సాధియాన్ జ్ఞానేశ్వర్ 2) రేవంత్ షిండే 3) పి.వి.సింధు 4) ఎవరూకాదు

**43.** ఉన్నత విద్యను అభివృద్ధి పరచడానికి తెలంగాణా ప్రభుత్వం ఇటీవల ఏ సంస్థతో MOU కుదుర్చుకుంది?

1) CSIR 2) ICAR 3) ISRO 4) CCMB

**44.** 2016, సెప్టెంబరు 26న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 8 కృత్రిమ ఉపగ్రహాలను ఒకేసారి ఏ వాహక నౌక ద్వారా పంపింది?

1) PSLV–C–35 2) PSLV–C–34 3) PSLV–C–33 4) PSLV–C–32

**45.** దేశంలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే National Center for Organic Farming పరిశోధనా కార్యాలయం ఎక్కడ ఉంది?

1) గజియాబాద్ 2) గోరఖ్‌పూర్ 3) గుర్గావ్ 4) హిస్సార్



www.eenadupratibha.net

**46.** చైనా, పాకిస్థాన్ ఆర్థిక కారిడార్‌లో భాగంగా పాక్ ఏ పోర్టును పునరుద్ధరించింది?

1) సింధు 2) కరాచి 3) గ్వాదర్ 4) పంజాబ్

**47.** అతిపెద్ద అంతరిక్ష టెలిస్కోప్ నిర్మాణాన్ని నాసా విజయవంతంగా పూర్తి చేసింది. అయితే ఇది హబుల్ టెలిస్కోప్ కంటే ఎన్నిరెట్లు శక్తిమంతమైంది?

1) 70 2) 80 3) 90 4) 100

**48.** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రత్యేక పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధికి ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) ఎన్ని కోట్ల రూపాయలు రుణసహాయం చేయడానికి అంగీకరించింది?

1) రూ. 2,400 కోట్లు 2) రూ. 4,400 కోట్లు 3) రూ. 3,400 కోట్లు 4) రూ. 5,400 కోట్లు

**49.** 2016, సెప్టెంబరు 14, 15 తేదీల్లో భారతదేశాన్ని సందర్శించిన అఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు ఎవరు?

1) అబ్దుల్ రషీద్ దుస్తుయ్ 2) హమీద్ కర్జాయ్

3) సలావుద్దీన్ రబ్బానీ 4) అష్రాఫ్ ఘని

**50.** GST అంశంలో వర్తకులు రాష్ట్రాల నియంత్రణలో ఉండాలంటే వారి గరిష్ఠ వార్షిక ఆదాయం ఎన్ని కోట్ల రూపాయలు ఉండాలి?

1) 1.0 2) 1.5 3) 2.0 4) 2.5

**51.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) బిహార్‌లో ప్రవేశపెట్టిన భూసంస్కరణలు చెల్లవని కామేశ్వరీ సింగ్ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.

2) రాజ్యాంగ సవరణలు ఆర్టికల్ 13కు వ్యతిరేకం కాదని సుప్రీంకోర్టు శంకరీ ప్రసాద్ కేసులో పేర్కొంది.

3) 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా నెహ్రూ ప్రభుత్వం 9వ షెడ్యూల్‌ను రాజ్యాంగానికి చేర్చింది.

4) IPSలోని సెక్షన్ 303 సమానత్వపు హక్కుకు వ్యతిరేకంకాదని మిథూ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.

**52.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) The Law Constitution – ఎ.వి. డైసీ

2) చట్టం కోసం సమానత్వ భావన – జపాన్

3) చట్టం మూలంగా సమాన రక్షణ భావన – అమెరికా

4) చట్టం దృష్టిలో సమానత్వ భావన – బ్రిటన్

**53.** 1947, ఫిబ్రవరి 12న జె.బి. కృపలాని నాయకత్వంలో 9 మంది సభ్యులతో ఏర్పడిన 'ప్రాథమిక హక్కుల ఉపసంఘం'లో లేనివారెవరు?

1) ఎ. కృష్ణస్వామి అయ్యర్, కె.టి. షా, ఎం.ఆర్. మసాని

2) రాజకుమరి అమృతకౌర్, హరనామ్ సింగ్, కె.ఎం. మున్షీ

3) హన్సతీ మెహినీ, నెహ్రూ, పట్టాభి సీతారామయ్య

4) జైరాందాస్ – దౌలత్ రాం, బి.ఆర్. అంబేడ్కర్, మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్

**54.** 1976లో మినీ రాజ్యాంగంగా పేరొందిన 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆర్టికల్ 368కు చేర్చిన 4, 5 క్లాజులు చెల్లవని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) మినర్వామిల్స్ కేసు 2) మిథు కేసు

3) కహూటా కేసు 4) దీప్‌చంద్ కేసు

**55.** కిందివాటిలో సుప్రీంకోర్టు కేసుల తీర్పులకు సంబంధించి సరికానిది ఏది?

1) ఇ.ఐ. టొబాకో కంపెనీ కేసు – వర్జీనియా పోగాకుపై అమ్మకం పన్ను విధించడం సమంజసమే.

2) చిరంజిత్ లాల్ కేసు – సమానుల్లో మాత్రమే సమానత్వం లభిస్తుంది.

3) విశాఖ కేసు – మహిళలు పనిచేస్తున్న ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధానికి మార్గదర్శకత్వాలు జారీ.

4) బెన్నెట్ కోల్‌మన్ కేసు – కేంద్ర ప్రభుత్వం న్యూస్ ప్రింట్ పంపిణీ విధానంలో చిన్న, పెద్ద పత్రికల మధ్య సమానంగా పంపిణీ చేయడం సమర్థనీయమే.

**56.** ఆర్టికల్ 123 ప్రకారం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా రాష్ట్రపతి జారీ చేసే ఆర్డినెన్స్ గరిష్ఠ జీవిత కాలం ఎంత?

1) 6 నెలల 6 వారాలు

2) 7 $\frac{1}{2}$ నెలలు లేదా 222 రోజులు

3) పార్లమెంట్ సమావేశమైన 6 వారాలు

4) పైవన్నీ సరైనవే

**57.** రాష్ట్రపతి జరిపే నియామకాలకు సంబంధించి, కిందివాటిలో సరికానిది ఏది?

1) ఆర్టికల్ 75(1) – ప్రధానమంత్రి

2) ఆర్టికల్ 148 – CAG

3) ఆర్టికల్ 76(1) – అటార్నీ జనరల్

4) ఆర్టికల్ 153 – రాష్ట్ర గవర్నరు

**58.** రాష్ట్రపతి అధికార విధులకు సంబంధించి కింద పేర్కొన్న ఆర్టికల్స్‌లో సరికానిదాన్ని గుర్తించండి.

1) లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్ నియామకం – ఆర్టికల్ 333

2) రాజ్యసభకు 12 మంది విశిష్ట వ్యక్తుల నియామకం – ఆర్టికల్ 80(3)

3) పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశం – ఆర్టికల్ 108

4) రాష్ట్రపతి అనుమతితోనే లోక్‌సభలో ఆర్థిక బిల్లులు ప్రవేశపెట్టడం – ఆర్టికల్ 117

**59.** ఆర్టికల్ 123 ప్రకారం రాష్ట్రపతి జారీచేసే ఆర్డినెన్స్‌లో దురుద్దేశ కారణాలు ఉంటే అలాంటి ఆర్డినెన్స్‌ను న్యాయస్థానాలు ప్రశ్నించవచ్చునని సుప్రీంకోర్టు ఏ కేసులో పేర్కొంది?

1) కపూర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

2) కౌసల్య వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

3) ఎ.కె. గోపాలన్ వర్సెస్ మద్రాస్

4) మేనకాగాంధీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

**60.** 1954లో బాబు రాజేంద్రప్రసాద్ PEPSU బిల్లు విషయంలో కిందివాటిలో ఏ వీటో అధికారాన్ని వినియోగించారు?

1) సస్పెన్సివ్ వీటో

2) క్వాలిఫైడ్ వీటో

3) అబ్సల్యూట్ వీటో

4) పాకెట్ వీటో

www.eenadupratibha.net

**61.** కిందివాటిలో జీవించే హక్కుకు సంబంధించి సరికానిది ఏది?

1) 21వ నిబంధన గురించి చట్టం నిర్ధారించిన పద్ధతి ప్రకారం మాత్రమే శిక్షించాలి.

2) జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో తాత్కాలికంగా రద్దవుతుంది.

3) గౌరవప్రదంగా జీవించే హక్కు.

4) కాలుష్య రహిత వాతావరణ హక్కు.

**62.** కిందివాటిలో విద్యాహక్కు 21(A) నిబంధన ప్రకారం సరికానిది?

1) విద్యను ప్రాథమిక హక్కుగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21(A)లో చేర్చారు.

2) విద్యాహక్కు దేశవ్యాప్తంగా 2010, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

3) విద్యాహక్కు అనేది వ్యక్తి గౌరవం పొందే హక్కుల్లో అంతర్భాగం అని మోహన్ జైన్ వర్సెస్ కర్ణాటక, ఉన్నికృష్ణన్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసుల్లో పేర్కొన్నారు.

4) ఏదీకాదు

**63.** ఆర్టికల్ 25 (2B)లో హిందువుల్లో లేనివారు?

1) సిక్కులు
2) జైనులు
3) యూదులు
4) బౌద్ధులు

**64.** కిందివాటిలో 'ఉమెన్ హెల్ప్‌లైన్' టోల్‌ఫ్రీ నెంబరు ఏది?

1) 1414
2) 1098
3) 1551
4) 1091

**65.** 86వ రాజ్యాంగ సవరణ చట్టం – 2002కు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) విద్యాహక్కు 21(A) నిబంధన ప్రకారం 6 నుంచి 14 ఏళ్లలోపు బాలలకు ఉచిత ప్రాథమిక విద్య.

2) 45వ నిబంధన ప్రకారం 6 ఏళ్ల లోపు బాలలకు బాలబడి విద్య.

3) ఈ చట్టం 2002, ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

4) ఈ చట్టం ద్వారా 11వ ప్రాథమిక విధిని చేర్చారు (51(A) నిబంధన)

**66.** 'కాన్ఫరెన్స్ ఆఫ్ చీఫ్ జస్టిసెస్'లో ఆమోదించిన తీర్మానంలో లేనిది-

1) హైకోర్టు న్యాయమూర్తి నియామకానికి కనీస అర్హత వయసు 45 సంవత్సరాలు.

2) సుప్రీంకోర్టు న్యాయమూర్తి నియామకానికి కనీస అర్హత వయసు 55 ఏళ్లు.

3) మెరిట్ అనే అంశం విస్మరించారు.

4) కొలీజియం సలహాను ప్రభుత్వం పాటించాలి.

**67.** సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ – యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1993)కు సంబంధించి సరికానిది ఏది?

1) న్యాయమూర్తుల నియామకంలో రాష్ట్రపతి తప్పనిసరిగా కొలీజియమ్‌ను సంప్రదించాలి.

2) ఈ తీర్పు ద్వారా కొలీజియం వ్యవస్థకు అంకురార్పణ జరిపింది జె.ఎస్. వర్మ

3) ఇది సెకెండ్ జడ్జస్ కేసుగా పేరొందింది.

4) న్యాయ నియామకాల కమిషన్ ఏర్పాటు చెల్లదు.

**68.** 1998లో రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ్ కొలీజియం పై ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీంకోర్టు న్యాయసలహాను అడగగా అత్యున్నత ధర్మాసనం చెప్పిన అంశాల్లో లేనిది ఏది?

1) 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం కొలీజియంపై తీర్పును ఇచ్చింది.

2) కొలీజియం అంటే ప్రధాన న్యాయమూర్తితో కలిపి మొత్తం 5 మంది న్యాయమూర్తులు.

3) రాష్ట్రపతి కొలీజియం సలహాను తప్పనిసరిగా పాటించాలి.

4) రాష్ట్రపతి కొలీజియం సలహాను తన విచక్షణ మేరకు తిరస్కరించవచ్చు.

**69.** కిందివాటిలో National Judges Appointment Commissionకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) దీన్ని 99వ రాజ్యాంగ సవరణ బిల్లుగా పార్లమెంటు $\frac{2}{3}$వ వంతు మెజార్టీ ద్వారా ఆమోదించింది.

2) రాష్ట్రపతి న్యాయమూర్తులను నియమించేందుకు కొలీజియం వ్యవస్థకు బదులుగా NJACని సంప్రదించాలి.

3) NJACని రాష్ట్రపతి 2015, ఏప్రిల్‌లో ఆమోదించారు.

4) 15 రాష్ట్రాల ఆమోదం పొందిన NJAC రాజ్యాంగ విరుద్ధమని, అది చెల్లదని సుప్రీంకోర్టు 2015, అక్టోబరులో పేర్కొంది.

**70.** కిందివాటిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తొలగింపు విధానానికి సంబంధించి సరికానిది ఏది?

1) తీర్మానాన్ని ప్రవేశపెట్టే సభాధిపతికి 14 రోజులు ముందు నోటీసు ఇవ్వాలి

2) తీర్మానాన్ని లోక్‌సభలో ప్రవేశపెడితే 100 మంది సభ్యులు, రాజ్యసభలో ప్రవేశపెడితే 50 మంది సభ్యుల సంతకాలు అవసరం.

3) ఒక సభ తిరస్కరించిన తొలగింపు తీర్మానాన్ని రెండో సభలో ప్రవేశపెట్టరాదు.

4) న్యాయమూర్తులను తొలగించే విధానాన్ని బ్రిటన్ నుంచి గ్రహించారు.

**71.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) ఎల్.ఎం. సింఘ్వి కమిషన్ – రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి.

2) సి. హెచ్. హనుమంతరావ్ కమిటీ – జిల్లా ప్రణాళికా బోర్డును ఏర్పాటు చేయాలి.

3) జి.వి.కె. రావు కమిటీ – జిల్లా అభివృద్ధి అధికారి పదవిని సృష్టించాలి.

4) దంత్ వాలా కమిటీ – జిల్లా ప్రణాళికాధికారి పదవిని ఏర్పాటు చేయాలి

**72.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) స్థానిక సంస్థల ప్రతినిధులకు 'గ్రామ్ శాట్' అనే ఉపగ్రహ ఛానెల్ ద్వారా శిక్షణను అందిస్తున్న రాష్ట్రం – కర్ణాటక

2) విలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ పేరుతో గ్రామీణ సంస్థలను ఏర్పాటు చేసిన రాష్ట్రం – హరియాణ

3) ఎస్సీలు లేని కారణంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ రద్దు చేసిన రాష్ట్రం – అరుణాచల్‌ప్రదేశ్

4) స్థానిక సంస్థల ఎన్నికల్లో జవాబుదారీతనం కోసం నిఘా కమిటీలను ఏర్పాటు చేసిన రాష్ట్రం – తమిళనాడు

**73.** మనదేశంలో స్థానిక స్వపరిపాలన సంస్థల పనితీరును ప్రోత్సహించడానికి కేంద్రప్రభుత్వం ప్రారంభించిన 'నిర్మల్ గ్రామీణ పురస్కార్' పారితోషికాలకు సంబంధించి సరికానిది ఏది?

1) ఉత్తమ జిల్లాపరిషత్ – రూ. 25 లక్షలు

2) ఉత్తమ మధ్యమిక పరిషత్ – రూ. 15 లక్షలు

3) ఉత్తమ గ్రామ పంచాయతీ – రూ. 5 లక్షలు

4) ఉత్తమ గ్రామ పంచాయతీ – రూ. 7 $\frac{1}{2}$ లక్షలు

**74.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) కేంద్రంలో పంచాయతీరాజ్ రాజ్ మంత్రిత్వశాఖను 2004లో ప్రారంభించారు

2) జిల్లా స్థాయిలో సామాజిక న్యాయ కమిటీలను సూచించిన కమిటీ – సి. హెచ్. హనుమంతరావు కమిటీ

3) మధ్యప్రదేశ్‌లో ఛాబ్రా నగరపాలక సంస్థ అధ్యక్షుడు 'రీకాల్' విధానం ద్వారా తొలగించిన మొదటి స్థానిక ప్రతినిధి అనుప్షర్ చౌహాన్

4) 'పీపుల్స్ ప్లాన్' పేరుతో జిల్లాప్రణాళిక బోర్డుల ద్వారా ప్రణాళికా వికేంద్రీకరణను సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రం – కేరళ

**75.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) 2007లో జిల్లా ప్రణాళికా బోర్డుల ఏర్పాటు, పని విధానంపై అధ్యయనం కోసం కేంద్రం నియమించిన కమిటి – ఈశ్వరన్ కమిటీ

2) స్థానిక సంస్థల ప్రతినిధులకు శిక్షణను ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (IGNOU)'తో ఒప్పందం కుదుర్చుకుంది

3) Panchayatraj Extension in Scheduled Areas – PESA చట్టం – 1996 నుంచి అమల్లోకి వచ్చింది.

4) భారత్‌లో జాతీయ స్థాయిలో గ్రామీణాభివృద్ధి పై పరిశోధన చేసే NIRD సంస్థ హైదరాబాద్‌లో ఉంది.

**76.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) సమన్స్ – రాష్ట్రపతి పార్లమెంట్ సమావేశాలను ప్రారంభించడం.

2) ప్రోరోగ్ – రాష్ట్రపతి పార్లమెంట్ సమావేశాలను దీర్ఘకాలంపాటు వాయిదా వేయడం.

3) డిసాల్వ్ – రాష్ట్రపతి పార్లమెంట్‌ను రద్దు చేయడం.

4) 14వ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత – ఎల్. కె. అద్వానీ

**77.** కిందివాటిలో లోక్‌సభకు పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి సరికానిది?

1) సాధారణ అభ్యర్థులు రూ. 25,000; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 12,500 డిపాజిట్ చెల్లించాలి.

2) దేశంలో ఏదైనా పార్లమెంటరీ నియోజక వర్గంలో ఓటరుగా నమోదై ఉండాలి.

3) ఎన్నికల గరిష్ఠ వ్యయం పరిమితి రూ. 70 లక్షలు.

4) ఎన్నికల వ్యయాల గురించి ఆడిట్ నివేదికను 45 రోజుల్లో ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలి.

**78.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) మొదటి లోక్‌సభ సభ్యుల సంఖ్య – 489

2) లోక్‌సభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య – 552

3) లోక్‌సభలో ఎస్సీ వర్గాలకు కేటాయించిన స్థానాలు – 84

4) లోక్‌సభలో ఎస్టీ వర్గాలకు కేటాయించిన స్థానాలు – 43

**79.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ 82 నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణకు సంబంధించి 'డీ లిమిలిటేషన్ కమిషన్'.

2) ఇంతవరకు మనదేశంలో నియమించినన డీలిమిటేషన్ కమిషన్‌లు – 4.

3) ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించారు.

4) ప్రస్తుత లోక్‌సభ సభ్యుల సంఖ్యను 2021 వరకు మార్చరాదని 2001లో నిర్ణయించారు.

**80.** కిందివాటిలో సరికాని ఆర్టికల్‌ను గుర్తించండి.

1) ఆర్టికల్ – 98 లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం.

2) ఆర్టికల్ – 100 పార్లమెంటులో కోరం నిర్ణయించడం.

3) ఆర్టికల్ – 101 ఒక వ్యక్తి ఏకకాలంలో రెండు సభల్లో సభ్యుడిగా కొనసాగరాదు.

4) ఆర్టికల్ – 106 పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు.

**81.** రాష్ట్రంలో మంత్రులుగా పనిచేసే వ్యక్తులు విధాన పరిషత్ లేదా విధాన సభలో ఏ సభలో సభ్యులైనప్పటికీ కూడా రెండు సభల సమావేశాల్లోనూ పాల్గొనవచ్చు అని తెలియజేసే ఆర్టికల్ ఏది?

1) 177 2) 179 3) 182 4) 164

**82.** కిందివాటిలో సరికానిది ఏది?

1) 2014లో ఆంధ్రప్రదేశ్ విధాన సభకు ప్రొటెం స్పీకర్ – పతివాడ నారాయణ స్వామి

2) 2014లో తెలంగాణ విధాన సభకు ప్రొటెం స్పీకర్ – కందూరి జానారెడ్డి

3) ఆంధ్రప్రదేశ్ విధాన సభకు మొదటి మహిళా స్పీకర్ – ప్రతిభా భారతి

4) తెలంగాణ విధాన సభకు మొదటి స్పీకర్ – పద్మాదేవేందర్ రెడ్డి

**83.** కిందివాటిలో సరికానిది ఏది?

1) రాష్ట్రశాసన సభకు పోటీ చేయాలంటే తప్పనిసరిగా ఆ రాష్ట్రంలో ఓటరుగా నమోదై ఉండాలి.

2) విధాన సభకు పోటీ చేయాలంటే కనీస వయసు 25 సంవత్సరాలు.

3) విధాన పరిషత్‌కు పోటీ చేయాలంటే కనీస వయసు 30 ఏళ్లు.

4) ఆర్టికల్ – 188 విధాన సభ కాలపరిమితి గురించి తెలియజేస్తుంది.

**84.** కిందివాటిలో ఆర్టికల్స్‌కి సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) 174(1) ఆర్టికల్ – శాసన సభ ఒక సమావేశానికి మరొక సమావేశానికి మధ్య 6 నెలలు మించరాదు.

2) 168 – రాష్ట్ర శాసన సభ నిర్మాణం

3) 166 – శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం

4) 169 – విధాన పరిషత్ ఏర్పాటు లేదా రద్దు

**85.** కిందివాటిలో సరికానిది ఏది?

1) విధాన సభలో కనిష్ఠ సభ్యుల సంఖ్య – 60

2) విధాన సభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య – 500

3) విధాన పరిషత్ కనిష్ఠ సభ్యుల సంఖ్య – 40

4) విధాన పరిషత్ గరిష్ఠ సభ్యుల సంఖ్య – 250

**86.** న్యాయస్థానాలు రద్దు చేసిన చట్టాలను ప్రభుత్వం మరొక రూపంలో అమలు చేయడాన్ని కిందివిధంగా పేర్కొంటారు

1) Pitch & Substance

2) Doctrine of Repugnancy

3) Colourable Legislation

4) modified Legislation

www.eenadupratibha.net

**87.** కిందివాటిలో ఆర్టికల్ 252 ప్రకారం రాష్ట్రాల కోరికపై పార్లమెంట్ రూపొందించిన అంశాలకు సంబంధించి సరికాని చట్టం ఏది?

1) వన్యప్రాణి సంరక్షణ చట్టం – 1972
2) జల కాలుష్య నివారణ చట్టం – 1974
3) గనుల చట్టం – 1952
4) పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం – 1976

**88.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) కేంద్రం 15 అంశాలపై పన్నులు విధిస్తుంది.
2) రాష్ట్రాలు 20 అంశాలపై పన్నులు విధిస్తాయి.
3) ఆర్టికల్ 266 – కేంద్ర సంఘటిత నిధి
4) ఆర్టికల్ 267 – రాష్ట్ర సంఘటిత నిధి

**89.** కిందివాటిలో కేంద్ర – రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలకు సంబంధించి సరికాని ఆర్టికల్ ఏది?

1) 252 2) 254 3) 255 4) 256

**90.** 10వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వ ఆదాయ వనరుల్లో 71 శాతం కేంద్రానికి, 29 శాతం రాష్ట్రాలకు కేటాయిస్తూ 2000లో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు?

1) 79 2) 80 3) 81 4) 82

**91.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఏ ప్రకరణ ద్వారా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఏర్పడింది?

1) 74, 338 A 2) 89, 339 A 3) 338, 74 4) ఏదీకాదు

**92.** కిందివాటిని జతపరచండి.

| | | |
|---|---|---|
| 1) ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ | ( ) | ఎ. 2006 |
| 2) కస్తూరిబా గాంధీ పాఠశాలలు | ( ) | బి. 2007 |
| 3) కస్తూరిబా గాంధీ విద్యాలయాలు | ( ) | సి. 2006 |
| 4) ఆదివాసి మహిళా స్వశక్తికార్ యోజన | ( ) | డి. 2004 |

1) 1-ఎ లేదా సి, 2-డి, 3-బి, 4-సి లేదా ఎ
2) 1-డి, 2-సి లేదా ఎ, 3-బి, 4-ఎ లేదా సి
3) 1-బి, 2-ఎ లేదా సి, 3-డి, 4-సి లేదా ఎ
4) ఏదీకాదు

**93.** పత్రికా స్వాతంత్ర్యం ఏ ప్రాథమిక హక్కులో అంతర్భాగంగా ఉంది?

1) స్వేచ్ఛ - స్వాతంత్ర్యపు హక్కు
2) సమానత్వపు హక్కు
3) మతస్వాతంత్ర్యపు హక్కు
4) విద్యాసాంస్కృతిక హక్కు

**94.** జాతీయ ఎస్టీ కమిషన్ తన 6వ నివేదికను ఎప్పుడు, ఎవరికి అందజేసింది?

1) ప్రధానమంత్రికి 25–10–2013
2) రాష్ట్రపతికి 25–10–2013
3) సుప్రీంకోర్టు ప్రధానమంత్రికి 25–10–2013
4) ప్రధానమంత్రికి 25–10–2013

**95.** జాతీయ ఎస్టీ కమిషన్ 19, ఫిబ్రవరి 2004న ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. ఈ కమిషన్‌కు 6 ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి. కిందివాటిలో ఎస్టీ ప్రాంతీయ కార్యాలయాలు లేని నగరం?

1) రాంచీ 2) జైపూర్ 3) భువనేశ్వర్ 4) బెంగళూరు

www.eenadupratibha.net

**96.** కిందివాటిలో ఏ గ్రంథాన్ని 'గ్రాన్‌విల్లే ఆస్టిన్' రచించారు?

1) Introduction to the study of law of the Constitution

2) The Indian Constitution..... Corner stone of a nation

3) Some laws of the Indian Constitution

4) The New Indian Modern Constitution

**97.** భారతదేశంలో రాష్ట్ర గవర్నరు ఎవరికి బాధ్యత వహిస్తారు?

1) రాష్ట్రశాసన వ్యవస్థ 2) భారత రాష్ట్రపతి

3) రాష్ట్రశాసన సభ 4) మంత్రి మండలి

**98.** స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో పార్లమెంటు ప్రథమ సమావేశం ఎప్పుడు జరిగింది?

1) 1950 2) 1947 3) 1952 4) 1951

**99.** న్యాయసమీక్ష అధికారానికి భారతదేశంలో పరిమితులు ఉండటానికి కారణం?

1) కార్యనిర్వాహకవర్గ ఆధిక్యత

2) శాసనసభ ఆధిక్యత

3) రాజ్యాంగ ఆధిక్యత

4) న్యాయ మూర్తులు బదిలీకావడం వల్ల

**100.** ముఖ్యమంత్రి రాజీనామా చేయదలిస్తే తన రాజీనామా పత్రాన్ని ఎవరికి ఇవ్వాల్సి ఉంటుంది?

1) ఆ రాష్ట్ర గవర్నరు 2) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3) రాష్ట్రపతి 4) ఉపముఖ్యమంత్రి

**101.** 'అధిక జాతీయాదాయం వల్ల వృద్ధిరేటు పెరిగి పేదరికాన్ని తగ్గించగలదు' అని పేర్కొనే ట్రికిల్ డౌన్ సిద్ధాంతంపై ఆధారపడిన నమూనా ఏది?

1) హరడ్ – డోమర్ నమూనా

2) మహలనోబిస్ నాలుగు రంగాల నమూనా

3) గున్నార్ మిర్డాల్ నమూనా

4) లక్డావాలా నమూనా

**102.** అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అన్ని అవరోధాలు, ఆటంకాలను నిర్మూలిస్తూ గరిష్ఠ స్థాయిలో ఆదాయం, ఉద్యోగితను సాధించాలని చెప్పే ప్రణాళిక ఏది?

1) వ్యవస్థాపన ప్రణాళిక 2) శక్తి ప్రణాళిక

3) అభివృద్ధి ప్రణాళిక 4) క్షేత్రస్థాయి ప్రణాళిక

**103.** రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ పథకాన్ని ప్రారంభించిన పంచవర్ష ప్రణాళిక ఏది?

1) 10వ 2) 11వ 3) 12వ 4) 9వ

**104.** భారత హరిత విప్లవ పితామహుడు ఎవరు?

1) సి.సుబ్రహ్మణ్యం 2) డాక్టర్.ఎం.ఎస్.స్వామినాథన్

3) వర్గీస్ కురియన్ 4) అమోల్ పాలేకర్

**105.** మౌలిక, భారీ పరిశ్రమల ఏర్పాటు ఆర్థిక ప్రగతికి దారితీస్తుంది అని అభివర్ణించిన ఫెల్డ్‌మెన్ నమూనా కింది ఏ నమూనాకు ఆధారమైంది?

1) గాడ్గిల్ ఫార్ములా 2) పి.ఎన్. హక్సర్ 3) మహలనోబిస్ 4) అశోక్ మెహతా

**106.** మొదటి పారిశ్రామిక తీర్మానంలో ఏ విభాగంలో పరిశ్రమలు ప్రైవేటు రంగానికి కేటాయించారు?

1) 5వ 2) 3వ 3) 4వ 4) 2వ

**107.** భారతదేశంలో ప్రభుత్వం కింది ఏ సంవత్సరంలో పారిశ్రామిక తీర్మానం ప్రవేశపెట్టలేదు?

1) 1991 2) 1977 3) 1985 4) 1980

**108.** 1956 పారిశ్రామిక తీర్మానంలో జాబితా 'బి'లో ఉన్న పరిశ్రమ ఏది?

1) విమాన నిర్మాణం 2) ఎరువులు 3) టెలిఫోన్ పరికరాలు 4) అన్నీ

**109.** సామ్యవాద రీతి సమాజ స్థాపనే ధ్యేయంగా ప్రారంభమైన మొదటి పారిశ్రామిక తీర్మానం?

1) 1956 2) 1948 3) 1985 4) 1977

**110.** ఏ పారిశ్రామిక తీర్మానంలో పరిశ్రమలను మూడు జాబితాలుగా వర్గీకరించారు?

1) 1991 2) 1975 3) 1947 4) 1956

**111.** ప్రైవేటు రంగ ముఖ్య లక్ష్యం?

1) ఉపాధి కల్పన 2) పేదరిక నిర్మూలన

3) లాభార్జన 4) ఆదాయ అసమానతల తగ్గుదల

**112.** దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయడాన్ని ఏమంటారు?

1) సరళీకరణ 2) గ్లోబలైజేషన్

3) ప్రైవేటీకరణ 4) గ్లోబలైజేషన్, ప్రైవేటీకరణ

**113.** ప్రపంచీకరణకు ఎక్కువగా దోహదం చేసేది/వి?

1) బహుళజాతి సంస్థలు 2) జాయింట్ సెక్టారు

3) స్మాల్ యూనిట్స్ 4) పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు

**114.** ప్రపంచీకరణలో భాగంగా వివిధ దేశాల మధ్య ప్రవహించేది/వి-

ఎ) వస్తువులు బి) సేవలు సి) సాంకేతిక పరిజ్ఞానం డి) మూలధనం

1) ఎ మాత్రమే 2) సి మాత్రమే 3) ఎ, బి 4) ఎ, బి, సి, డి

**115.** ప్రపంచీకరణకు అత్యవసర నిబంధనలు ఏవి?

ఎ) వ్యాపార స్వేచ్ఛ బి) నాణ్యమైన అవస్థాపనా సదుపాయాలు

సి) ప్రభుత్వ ప్రోత్సాహం డి) మానవ వనరుల లభ్యత

1) సి 2) ఎ 3) ఎ, సి 4) అన్నీ

**116.** భారతదేశంలో రైతులు ఎక్కువగా ఎన్ని పంటలు పండిస్తున్నారు?

1) 3 2) ఒక పంట 3) 2 4) అన్నీ

**117.** కింది ఏ పంటల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది?

1) పప్పుదినుసులు 2) పత్తి 3) కూరగాయలు 4) గోధుమలు

**118.** మనదేశంలో ఎక్కువ విస్తీర్ణంలో ఏ పంట సాగుచేస్తున్నారు?

1) వరి 2) గోధుమ 3) జొన్న 4) చెరకు

**119.** ప్రస్తుత ఆర్థిక సర్వే ముందస్తు అంచనాల ప్రకారం ఆహారధాన్యాల ఉత్పత్తి 2015 – 16 కాలంలో ఎంత ఉంది? (మిలియన్ టన్నుల్లో)

1) 270 2) 253 3) 245 4) 320

**120.** భారత విదేశీ వ్యాపారంలో వ్యవసాయం అనుబంధ రంగాల వాటా ప్రస్తుతం ఏ విధంగా ఉంది?

1) 25% 2) 18% 3) 32% 4) ఏదీకాదు

**121.** గ్రీన్ రెవల్యూషన్ అనే పదాన్ని మొదటగా ఉపయోగించింది?

1) నార్మన్ బోర్లాగ్ 2) ఎం.ఎస్. స్వామినాథన్

3) ఐక్యరాజ్యసమితి 4) విలియం గాండ్

**122.** కిందివాటిలో హరిత విప్లవానికి సంబంధించని అంశం ఏది?

1) నీటి పారుదల సౌకర్యాలు 2) అధిక దిగుబడి విత్తనాలు

3) క్రిమి సంహారక మందులు 4) ఏదీకాదు

**123.** సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమానికి సంబంధించి సరైన వాదన-

ఎ) ఈ పథకాన్ని సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో అమలుపరచలేదు.

బి) దేశవ్యాప్తంగా ఏడు జిల్లాల్లో అమలు చేశారు.

సి) విత్తనాలు, పరపతి, సాగునీరు లాంటివి దీని ద్వారా అందిస్తారు.

డి) దీన్ని ప్యాకేజీ పథకం అంటారు.

1) ఎ 2) ఎ, సి 3) సి, డి 4) ఎ, బి, సి, డి

**124.** కిందివాటిలో హరిత విప్లవం దేనిలో సఫలమైంది?

1) గోధుమలు, బంగాళాదుంపలు 2) జొన్నలు, నూనెగింజలు

3) టీ, కాఫీ 4) వరి, సోయా

**125.** హరిత విప్లవం ఏ పంటపై దుష్ప్రభావాన్ని చూపింది?

1) క్యాబేజి 2) పప్పుధాన్యాలు 3) పత్తి 4) వేరుశనగ

**126.** జాతీయ వ్యవసాయ బీమా పథకానికి సంబంధించి సరైంది?

1) దీన్ని రాష్ట్రీయ కృషి బీమా యోజన అంటారు.

2) అన్ని రకాల పంటలకు వర్తిస్తుంది.

3) ఆర్థికశాఖ ఈ పథకానికి మూలధనాన్ని సమకూరుస్తుంది.

4) దీన్ని రాష్ట్రీయ కృషి బీమా యోజన అంటారు, ఇది అన్ని రకాల పంటలకు వర్తిస్తుంది.

**127.** జాతీయ వ్యవసాయ బీమా పథకం ద్వారా ఇచ్చే ఇన్సూరెన్స్ సబ్సిడీని ఎవరు భరిస్తారు?

ఎ) కేంద్ర ప్రభుత్వం బి) రాష్ట్ర ప్రభుత్వం

సి) జీవిత బీమా సంస్థలు డి) సాధారణ బీమా సంస్థలు

1) ఎ 2) బి 3) సి, డి 4) ఎ, బి

**128.** జాతీయ వ్యవసాయ బీమా పథకాన్ని 2003 నుంచి Agricultural Insurance Company of India నిర్వహిస్తుంది. అంతకు ముందు ఈ పథకాన్ని ఎవరు నిర్వహించేవారు?

1) GIC 2) LIC 3) CPIS 4) WBCIS

**129.** పశుగణ బీమా పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1993 – 94 2) 1975 – 76 3) 2005 – 06 4) 1988 – 89

**130.** విత్తన బీమా పథకం అమల్లోకి వచ్చిన సంవత్సరం-

1) 1999 – 2000 2) 2009 – 10 3) 2011 – 12 4) 2013 – 14

**131.** 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా దశాబ్ద వృద్ధిరేటు ఎంత?

1) 17.7% 2) 20.12% 3) 21.04% 4) 23%

**132.** 2001లో పోలిస్తే 2011లో జనసాంద్రత పెరుగుదల ఎంతగా నమోదైంది?

1) 82 2) 57 3) 32 4) 18

**133.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా ఎంత?

1) 102.7 కోట్లు 2) 112.05 కోట్లు 3) 121.05 కోట్లు 4) 123.5 కోటు

**134.** 2011లో అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రం?

1) పశ్చిమ్ బంగా 2) మహారాష్ట్ర 3) తమిళనాడు 4) కర్ణాటక

**135.** 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామీణ జనాభా శాతం-

1) 72.2% 2) 70.2% 3) 68.8% 4) 66.3%

**136.** ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న అత్యంత ప్రధానమైన సవాళ్లు ఏమిటి?

1) వ్యవసాయంలో ఉపాధి ఎలా పెంచాలి?

2) ప్రభుత్వ రంగాన్ని ఎలా బలోపేతం చేయాలి?

3) ప్రపంచంలోని అతి సమర్థ దేశాలతో ఎలా పోటీ పడాలి?

4) సమాజంలో అధిక వర్గాలకు ఆహార భద్రత, మౌలిక వసతులు ఎలా కల్పించాలి?

**137.** కిందివాటిలో వేటిని క్రమంగా తగ్గిస్తూ, అంతిమంగా నిర్మూలించాలని ప్రణాళికలు సూచిస్తాయి?

ఎ) పేదరికం, నిరుద్యోగిత, అసమానతలు
బి) జనాభా, మానవ అభివృద్ధి, సామాజిక అవస్థాపన
సి) పోషకాహార లోపం, రోగాలు, నిరక్షరాస్యత
డి) వ్యవసాయం, ఉద్యోగిత, అక్షరాస్యత

1) ఎ, సి 2) బి, డి 3) సి, డి 4) ఎ, బి

**138.** కింది వాక్యాలను గమనించండి.

ఎ) జనాభాలో ఆర్థికవృద్ధి కొద్ది భాగానికి మాత్రమే పరిమితం.

బి) మూలధనం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానికి సంబంధించి అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందని దేశాల మధ్య అసమానతలు నామమాత్రంగా ఉండొచ్చు.

సి) అభివృద్ధి చెందిన, చెందని దేశాల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి.

డి) అభివృద్ధి చెందని దేశాల్లో పేదరికం అధికంగా ఉంటుంది.

1) సి, డి, ఎ 2) డి, ఎ, బి 3) ఎ, బి, సి 4) బి, సి, డి

**139.** కిందివాటిలో హిందూ వృద్ధిరేటును సంబంధించినవి ఏవి?

ఎ) వ్యవసాయ వృద్ధిరేటు

బి) స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటు

సి) సగటున సాలీనా వృద్ధిరేటు సుమారు 3.5% సాధించడం

డి) స్థూల మూలధన కల్పన వృద్ధిరేటు

1) సి, డి 2) డి, ఎ 3) ఎ, బి 3) బి, సి

**140.** నీటి వినాశనం వల్ల జరిగే నష్టాన్ని తక్కువ అంచనా వేయలేం. బహుళార్థ సాధక ప్రాజెక్టుల సేద్యపు సంభావ్యత తగ్గుతూ ఉంది. అందుకు ప్రధాన కారణం ఏమిటి?

1) భూసార వినాశనం

2) భూసార పునరుద్ధరణ

3) కొట్టుకుపోయి అడుగున పేరుకుపోయిన బురద, ఒండ్రుమట్టి

4) వరదలు

**141.** 1919లో స్థాపించిన అంతర్జాతీయ కార్మిక సంఘం ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) బొంబాయి 2) స్విట్జర్లాండ్

3) వియన్నా 4) న్యూయార్క్

**142.** కర్మాగారాల చట్టం 1948కి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల మధ్య స్త్రీలను ఏ పనిలోకీ తీసుకోరాదు.

2) కర్మాగారం అంటే విద్యుత్, యంత్రాల సహకారంతో 10 మంది కంటే ఎక్కువ మంది పనిచేసే చోటు.

3) కర్మాగారం అంటే విద్యుత్, యంత్రాలు లేకుండా 20 మంది కంటే ఎక్కువ మంది పనిచేసే చోటు.

4) పైవన్నీ

**143.** కిందివాటిలో కార్మిక శిక్షణకు నెలకొల్పిన ప్రాంతానికి సంబంధించి సరికాని జత ఏది?

1) ది లేబర్ బ్యూరో – ముంబయి

2) సెంట్రల్ బోర్డ్ ఫర్ వర్కర్స్ ఎడ్యుకేషన్ – నాగ్‌పుర్

3) వి.వి.గిరి నేషన్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ – నోయిడా

4) డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ – ధన్‌బాద్

**144.** కార్మికులకు సంబంధించిన విషయాలు రాజ్యాంగంలోని ఏ జాబితాలో ఉన్నాయి?

1) కేంద్ర జాబితా 2) ఉమ్మడి జాబితా

3) రాష్ట్ర జాబితా 4) ఏదీకాదు

**145.** కిందివాటిలో ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖకు సంబంధించిన విభాగం ఏది?

1) డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్

2) డైరెక్టరేట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ మెడికల్ సర్వీసెస్

3) లేబర్ కోర్ట్ అండ్ ఇండస్ట్రీయల్ ట్రిబ్యునల్స్

4) పైవన్నీ

www.eenadupratibha.net

**146.** కిందివాటిలో సరికానిది ఏది?

1) 1948లో ఫ్రాన్స్ మొదటిసారిగా మిశ్రమ ఆర్థికవ్యవస్థ విధానం, జాతీయస్థాయి ప్రణాళికలను ప్రవేశపెట్టింది.

2) ప్రాంతీయ అసమానతలు అధికంగా ఉంటే వికేంద్రీకృత ప్రణాళిక లేదా ప్రాంతీయ ప్రణాళికలు అమలుచేసి సంతులిత వృద్ధి సాధించవచ్చు.

3) ప్రణాళికల వల్ల దేశ వనరులు సమర్థవంతంగా వినియోగించడం లేదు.

4) ఇండియా వికేంద్రీకృత ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధిస్తుంది.

**147.** సరైనవాటిని గుర్తించండి.

ఎ) భారత ఆర్థికవ్యవస్థ రూపశిల్పి, ప్రణాళిక రూపకర్తగా జవహర్ లాల్ నెహ్రూను పేర్కొంటారు.

బి) ప్రణాళిక సంఘం ఏర్పాటు సమయంలో ఆర్థికశాఖ మంత్రి కె.సి. నియోగి.

సి) ప్రణాళిక సంఘం కార్యాలయ భవనాన్ని యోజన భవన్ అంటారు.

డి) ప్రణాళిక సంఘం ఎక్స్అఫీషియో ఛైర్మన్‌గా ప్రధాని ఉంటారు.

1) ఎ, బి　　2) బి, సి　　3) ఎ, బి, సి　　4) ఎ, సి, డి

**148.** 1978లో జనతా ప్రభుత్వం ఎవరి నేతృత్వంలో రోలింగ్ ప్లాన్‌ను అమలు చేసింది?

1) మహలనోబిస్　　2) లక్డావాలా　　3) గాడ్గిల్　　డి) మన్మోహన్ సింగ్

**149.** కింది ఏ ప్రణాళిక కాలంలో ఇద్దరు ప్రధానులు మృతి చెందారు?

1) 2వ　　2) 3వ　　3) 4వ　　4) 5వ

**150.** వివిధ ప్రణాళికల రక్షిత వృద్ధిరేటును జతపరచండి.

| ప్రణాళికలు | వృద్ధిరేట్లు |
|---|---|
| 1) 4వ | ఎ) 5.2% |
| 2) 6వ | బి) 5% |
| 3) 7వ | సి) 6.5% |
| 4) 9వ | డి) 5.7% |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి　　2) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి

3) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి　　4) 1-ఎ, 3-డి, 3-బి, 4-సి

## సమాధానాలు

1-2; 2-3; 3-4; 4-3; 5-2; 6-3; 7-1; 8-4; 9-4; 10-2; 11-3; 12-2; 13-3; 14-1; 15-1; 16-1; 17-4; 18-3; 19-1; 20-4; 21-3; 22-3; 23-2; 24-2; 25-1; 26-3; 27-4; 28-1; 29-4; 30-3; 31-1; 32-4; 33-3; 34-1; 35-3; 36-1; 37-1; 38-3; 39-3; 40-3; 41-1; 42-1; 43-3; 44-1; 45-1; 46-3; 47-4; 48-3; 49-4; 50-2; 51-4; 52-2; 53-3; 54-1; 55-4; 56-4; 57-4; 58-1; 59-1; 60-3; 61-2; 62-2; 63-3; 64-4; 65-3; 66-4; 67-4; 68-4; 69-3; 70-4; 71-4; 72-4; 73-3; 74-2; 75-1; 76-3; 77-4; 78-4; 79-4; 80-1; 81-1; 82-4; 83-4; 84-3; 85-4; 86-3; 87-3; 88-4; 89-4; 90-2; 91-4; 92-1; 93-1; 94-2; 95-4; 96-2; 97-2; 98-3; 99-3; 100-1; 101-2; 102-3; 103-2; 104-2; 105-3; 106-3; 107-3; 108-2; 109-1; 110-4; 111-3; 112-2; 113-1; 114-4; 115-4; 116-2; 117-1; 118-1; 119-2; 120-2; 121-4; 122-4; 123-3; 124-1; 125-2; 126-4; 127-4; 128-1; 129-1; 130-1; 131-1; 132-2; 133-3; 134-1; 135-3; 136-4; 137-1; 138-1; 139-4; 140-3; 141-2; 142-4; 143-1; 144-2; 145-4; 146-3; 147-4; 148-2; 149-2; 150-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net